**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.02-05-2018.**

## <u>హత్య యత్నం కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో 2017వ సంవత్సరంలో **క్రైం.నెం.148/2017 సెక్షన్ 307, 498 (ఎ) ఐ.పి.సి**కేసులో నిందితుడైన కృష్ణలంకకు చెందిన ఉప్పుతల శివదుర్గా రావు అలియాస్ దుర్గా రావు(30)కు ఈ రోజు అనగా ది.02.05.2018న 5వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు నిందితునకు 10 సం॥లు జైలు శిక్ష మరియు రూ.1500 జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే..కృష్ణలంకకు చెందిన ఉప్పుతల దుర్గ(28) ముద్దాయి అయినటువంటి శివదుర్గా రావుకు 11 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు మగ పిల్లలు సంతానం, వీరు కూలిపనులు చేసుకుని జీవిస్తారు. ఈ క్రమంలో ముద్దాయి అయిన శివదుర్గా రావు తరచుగా తన భార్యను అనుమానిస్తూ కొడుతూ తిడుతూ మానశికంగా శారిరకంగా వేదిస్తు ప్రతి వానితో అక్రమం సంబందం ఉన్నట్లుగా భావిస్తూ ఉండగా దుర్గ అలాగే తన భర్తతో కాపురం చేస్తు వచ్చింది. ది.26.02.2017వ తేది ఉదయం 10 గంటల సమయంలో శివదుర్గా రావు భార్యతో గొడవపడి కొట్టి నీఅంతు చూస్తానని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయినాడు. అదేరోజు వన్‌టౌన్‌లో రథోత్సవం కార్యక్రమం ఉన్నందున దుర్గ తన ఇద్దరి పిల్లలను మరియు తన తమ్ముడు భార్య అయిన శివ పార్వతితో కలసి వెళ్ళి రాత్రి 8.30 గంటల సమయంలో తిరిగి ఇంటికి వస్తూ కృష్ణలంక, రాణీగారి తోట సమీపంలోని రాజస్థాన్ టీస్టాల్ దగ్గర తన పిల్లలకు నూడిల్స్ కొనుచుండగా, ముద్దాయి అయిన శివదుర్గా రావు తన భార్య అయిన దుర్గను ఉదయం జరిగిన గొడవను మనుసులో పెట్టుకుని, ముందస్తు పథకం ప్రకారం తన భార్యను ఎలాగైనా చంపాలనే ఉద్దేశ్యంతో, నూడిల్స్ కొనుచున్న తన భార్యను వెనుక నుండి తనతో తెచ్చుకున్న పిడి భాకుతో కుడి వైపు పిరుదుమీద బలంగా పోడిచి అక్కడ నుండి పారిపోయినాడు. పోడిచిన కత్తి దుర్గ వంటికి అలాగే ఉంది, అంతట వెంటనే తన మరదలు అయిన శివ పార్వతి రక్తపు మడుగులలో ఉన్న దుర్గను విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌లో జాయిన్ చేసి చికిత్స చేయించగా, డాక్టరు గారు సర్జిరీ చేసి ఆ కత్తిని తోలగించడం జరిగింది. ఈ క్రమంలో ఉప్పల దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ బి.శ్రీనివాస్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన ఉప్పుతల శివదుర్గా రావు అలియాస్ దుర్గా రావు(30)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవ ప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 11 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 5వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి శ్రీ మజ్జి బబిత గారు, ఈ రోజు అనగా ది.02.05.2018న నిందితునకు 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.1500 జరిమానా విధించడం జరిగింది.

---xx---